

మహిళా భక్తులతో కలిసి పూజల్లో పాల్గొన్న మహంకాళేశ్వర దేవాలయ కమిటీ చైర్మన్ గాజుల అంజయ్య దంపతులు



చార్మినార్ భాగ్యలక్ష్మీ పూజల్లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



పురానాపూల్ మూసీ నదిలో రావణ దహన దృశ్యం



ఊంజల్ సేవలో పాల్గొన్న యువకులు



ముఖేష్ సింగ్‌ను సన్మానించిన సమితి అధ్యక్షులు జితేందర్ సింగ్



గణేష్‌ఘాట్ వేడుకల్లో ఊరేగింపునకు స్వాగతం పలుకుతున్న కుందన్‌లాల్ జైస్వాల్ ఫ్యామిలీ ట్రస్ట్ చైర్మన్ రాజేందర్ పరిషద్



వేడుకల్లో భరత నాట్యం చేస్తున్న చిన్నారి



పూజల్లో మధుసూదన్‌గౌడ్ దంపతులు

వైభవంగా దసరా వేడుకలు

చార్మినార్: పాతబస్తీలో దసరా పండుగ ఘనంగా జరిగింది. ఆదివారం కూడా ఆయా దేవాలయాల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. యువతీ యువకుల కేరింతల నడుమ శనివారం అర్ధరాత్రి వరకు పాతబస్తీలోని పలు ప్రాంతాల్లో రావణ దహనం కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి.

గోల్కొండ: కార్వాన్ ధార్మిక ఉత్సవ సమితి, హిందూ సేవా సమాజ్ ఆధ్వర్యంలో కార్వాన్, గోల్కొండ కోటలో పూజలు, రావణ దహన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. గోల్కొండ వేడుకల్లో మాజీ రాజ్యసభ సభ్యులు వి.హనుమంతరావు, రాపోలు ఆనందభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

జియాగూడలో ఘనంగా రావణదాహన వేడుక

జియాగూడ: పురానాపూల్ మూసీనది గణేష్‌ఘాట్‌లో 74వ సీమోలంగన్ సమితి ఆధ్వర్యంలో నారాయణ్‌కళా చారిటబుల్ కల్చరల్ ట్రస్ట్ ద్వారా రావణదహన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సమితి అధ్యక్షులు టి.జితేందర్ సింగ్ ముఖ్యఅతిథిగా హాజరై మాజీ కార్పొరేటర్ ముఖేష్ సింగ్‌ను సన్మానించారు. అనంతరం జియాగూడ వీరశైవ కక్క సమాజ్ నుండి పలువురు స్వాతంత్ర్య సమరయోధులు, భారతమాత, హనుమాన్ వేషధారణలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం రావణ దహనం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దర్శన్, లాల్ సింగ్, మాజీ కార్పొరేటర్ పరమేశ్వరీ సింగ్, సమితి అధ్యక్షులు మనోజ్ సింగ్, కిషన్ సింగ్, ప్రధాన కార్యదర్శి వీరేందర్ కుమార్, కోశాధికారి సందీప్ సింగ్, డి.రాం సింగ్, దత్త తివారి, ప్రశాంత్, కెమ్‌చంద్, నరేందర్ పర్షాద్, వీరేందర్ పర్షాద్ జైస్వాల్, రాకేష్ కుమార్, సదానందం గుప్తా, రాజేందర్ పర్షాద్ జైస్వాల్, విపిన్‌రాజ్ సింగ్, అజిత్ సింగ్, రాహుల్, అజిత్ హిందుజ, ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.



దసరా ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులు



మీరాలంమండిలో రావణ దహనం



గోల్కొండ కోటలో వి.హనుమంతరావును సన్మానిస్తున్న దృశ్యం



లంగర్‌హౌస్ దసరా ఉత్సవ సమితి వారు బీజేపీ నాయకులు దేవర శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న దృశ్యం



గోల్కొండ కోటలో రావణ దహన కార్యక్రమంలో మాజీ ఎంపీ రాపోలు ఆనంద్‌భాస్కర్



సాంస్కృతిక కార్యక్రమాల విజేతలకు బహుమతులు అందజేస్తున్న బి.పి.తివారీ



బి.శ్రీకాంత్‌చారిని సన్మానిస్తున్న గోల్కొండ ఇన్‌స్పెక్టర్ బి.సైదులు



కేశవస్వామినగర్ బతుకమ్మ వేడుకల్లో ధార్మిక ఉత్సవ సమితి అధ్యక్షుడు శివకుమార్ యాదవ్, ముచ్చింతల సత్యనారాయణ



కేఎస్ నగర్‌లో ధార్మిక ఉత్సవ సమితి రావణ్ దహన కార్యక్రమంలో చైర్మన్ కాంతిలాల్, అధ్యక్షుడు శివకుమార్ యాదవ్, ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, ముచ్చింతల సత్యనారాయణలు



దసరా వేడుకల్లో అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొన్న గోషామహల్ బీఆర్‌ఎస్ నాయకుడు ఆశీష్‌కుమార్ యాదవ్



గుడిమల్కాపూర్ అమ్మవారికి పూజలు చేస్తున్న దృశ్యం



మహ్మద్ వహీదుద్దీన్‌ను సత్కరిస్తున్న గుజరాతి సేవా మండల్ నాయకులు



నాగులచింత ఆర్య మైదానంలో మాజీ కార్పొరేటర్ ఆలే జితేంద్ర తదితరులు



పూజల్లో పాల్గొన్న దక్షిణ మండలం డీసీపీ స్నేహా మెహ్రా, ఛత్రినాక ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి



దసరా ఉత్సవాల్లో అధ్యక్షుడు బోగిబాల్‌రాజ్ తదితరులు



రామ్‌లీలా మైదానంలో దసరా వేడుకలు



కార్వాన్ సరస్వతీ విద్యాపీఠంలో ఆర్‌ఎస్‌ఎస్ నిర్వహించిన బాల విజయదశమి ఉత్సవం



దసరా పండుగ సందర్భంగా లాల్‌దర్వాజాలో నిర్వహించిన ఉత్సవాల్లో మహిళలు

దత్తాత్రేయకు శుభాకాంక్షలు



దత్తాత్రేయతో మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ

చార్మినార్: హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయను కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేసినట్లు బీజేపీ మాజీ అధికార ప్రతినిధి మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ తెలిపారు. ఆదివారం నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జరిగిన దసరా అలయ్ బలయ్ కార్యక్రమానికి హాజరైన దత్తాత్రేయను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసినట్లు చెప్పారు.

శుభాకాంక్షలు



అబిడ్స్: ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను గోషామహల్ నియోజకవర్గ కాంగ్రెస్ నేత వాసు ముదిరాజ్, సుభాష్ పుష్పగుచ్ఛం అందజేసి దసరా సుభాకాంక్షలు తెలిపారు. నాగేందర్ మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఇంటింటా అందించేందుకు కృషి చేయాలన్నారు.

అందరూ సంతోషంగా ఉండాలి



తలసానికి దసరా శుభాకాంక్షలు తెలుపుతున్న శేఖర్‌రెడ్డి

గోల్కొండ: పండుగలను సుఖసంతోషాలతో జరుపుకోవాలని మాజీమంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. దసరా సందర్భంగా సీనియర్ బీఆర్‌ఎస్ నేత కె.శేఖర్‌రెడ్డి నాయకులతో మాజీ మంత్రిని కలిసి శాలువా కప్పి దసరా శుభాకాంక్షలు తెలిపారు.

బంగారు కిరీటం సమర్పణ



బంగారు కిరీటంతో దేవాలయ కమిటీ ప్రతినిధులు

చార్మినార్: మీరాలంమండి శ్రీ మహాంకాళేశ్వర దేవాలయం అమ్మవారికి ప్రత్యేకంగా తయారు చేయించిన బంగారు కిరీటాన్ని సమర్పించారు. దసరా శరన్నవరాత్రి వేడుకల ముగింపు సందర్భంగా దేవాలయ కమిటీ చైర్మన్ గాజుల అంజయ్య ఆధ్వర్యంలోని ప్రతినిధుల బృందం బంగారు కిరీటంతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ అమ్మవారికి సమర్పించారు. కార్యక్రమంలో కాట రమేష్, మహేష్, గబ్బర్, శ్రీకాంత్, దన్ను, లకన్ తదితరులు పాల్గొన్నారు.

సేవలకు గుర్తింపుగా అవార్డులు



గోల్కొండ: అవార్డులు బాధ్యతలను పెంచడమే కాకుండా చేసిన సేవలకు గుర్తింపు అని గోల్కొండ డివిజన్ ఏసీపీ సయ్యద్ ఫయాజ్ అన్నారు. తెలంగాణ ఫ్యామిలీ కౌన్సెలింగ్ ఆర్గనైజేషన్(టీఎఫ్‌సీవో) ఆధ్వర్యంలో ఆదివారం ఆయనకు శాలువాలు కప్పి సన్మానించారు. సంస్థ నిర్వాహకులు మహ్మద్ నజీబ్ లాభాపేక్ష లేని సంఘ సేవకులని కొనియాడారు. ఒకవైపు ఫ్యామిలీ కౌన్సెలింగ్ విజయవంతంగా చేస్తూ, మరోవైపు నిరుపేదలను తనవంతుగా ఆదుకుంటున్న మహ్మద్ నజీబ్ సేవా కార్యక్రమాలు మునుముందు కూడా కొనసాగాలని ఆకాంక్షించారు. ఆయన వెంట టీఎఫ్‌సీవో ప్రతినిధులు ఇస్మాయిల్, ఖాలేద్ అలీఖాన్, సమీర్ తదితరులున్నారు.

దత్తాత్రేయకు భజరంగ్‌సేన సన్మానం



దత్తాత్రేయను సన్మానించిన ఎన్‌ఆర్ లక్ష్మణ్‌రావు తదితరులు

అబిడ్స్: నాంపల్లి ఎగ్జిబిషన్‌గ్రౌండ్‌లో ఆదివారం నిర్వహించిన అలయ్ బలయ్ కార్యక్రమంలో రాష్ట్ర భజరంగ్‌సేన అధ్యక్షుడు ఎన్ ఆర్ లక్ష్మణ్‌రావు హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయను సత్కరించారు. ఈ సందర్భంగా ఎన్‌ఆర్ లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ ప్రజల్లో స్నేహభావాలు, ప్రేమానురాగాలు పెంపొందించేందుకు అలయ్ బలయ్ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. ప్రతి సంవత్సరం బండారు విజయలక్ష్మి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఈ కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషకరమన్నారు. కార్యక్రమంలో హరి, నరేష్, కౌశిక్, అవినాష్‌దేవుడా తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవ కమిటీ నిర్వాహకులకు సత్కారం



సత్కార సభకు హాజరైన సంజయ్‌కుమార్, శివకుమార్, చంద్రశేఖర్

నాంపల్లి: శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించిన ఉత్సవ కమిటీ నిర్వాహకులకు సైఫాబాద్ ఏసీపీ సంజయ్‌కుమార్ ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఎంఎన్‌జే కేన్సర్ ఆసుపత్రి ప్రాంగణంలో శరన్నవరాత్రి మండపాల నిర్వాహకులకు సత్కార సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏసీపీ సంజయ్‌కుమార్ మాట్లాడుతూ దేవీ నవరాత్రులు వైభవోపేతంగా జరిగాయని, ఆలయాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామని, నిర్వాహకులు పోలీసులకు సహకరించారని అన్నారు. కార్యక్రమంలో నిలోఫర్ కేఫ్ నిర్వాహకులు బాబూరావు, ఉత్సవ కమిటీ చైర్మన్ శివకుమార్, కార్యదర్శి చంద్రశేఖర్, అర్చకులు శ్రీనివాసశర్మ, సభ్యులు బి.శివ, రాజేష్ యాదవ్, విజయ్, సాయి, రవి, సునిత తదితరులు పాల్గొన్నారు.

ప్రజాదర్బార్‌కు విశేష స్పందన: కార్వాన్ ఎమ్మెల్యే



ప్రజాదర్బార్‌లో సమస్యలు వింటున్న ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్

గోల్కొండ: ప్రజాదర్బార్‌కు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ అన్నారు. ఆదివారం ఆయన టోలిచౌకీ మెరాజ్ కాలనీలోని తన కార్యాలయం వద్ద ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్వాన్, లంగర్‌హౌస్, టోలిచౌకీ డివిజన్‌ల నుంచి పలువురు వచ్చి సమస్యలను వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి వెంటనే పరిష్కరిస్తానన్నారు. వివిధ సంక్షేమ పథకాలకు దరఖాస్తులకు సంబంధించిన ఫిర్యాదులు కూడా వస్తున్నాయన్నారు. సాంకేతిక కారణాలతో కొన్ని సంక్షేమ పథకాల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని కూడా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నానని చెప్పారు. కార్యక్రమంలో నానల్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ మహ్మద్ నసీరుద్దీన్, టోలిచౌకీ డివిజన్ మజ్లిస్ అధ్యక్షులు హారూన్‌ఫరాన్, అబీన్ చౌస్ తదితరులున్నారు.

ఆరు హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

– మహ్మద్ సలావుద్దీన్ లోధీ



చార్మినార్: ప్రజలకిచ్చిన ఆరు హామీలను అమలు చేయడంలో సీఎం రేవంత్‌రెడ్డి పూర్తిగా విఫలమయ్యారని బీఆర్‌ఎస్ చార్మినార్ నియోజకవర్గ ఇన్‌చార్జి మహ్మద్ సలావుద్దీన్ లోధీ అన్నారు. ఆదివారం పురానీ హవేలీలోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను తప్పుతోవ పట్టిస్తోందని, మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్ పేరుతో పరీవాహక ప్రజలను రోడ్డు పాల్జేస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎన్నో హామీలిచ్చి పక్కన పెట్టిందని ఆరోపించారు. ముఖ్యంగా ముస్లిం మైనార్టీ ప్రజలను పూర్తిగా పక్కన పెట్టిందని విమర్శించారు. చేపట్టబోయే సర్వేలో ముస్లిం మైనార్టీల ప్రస్తావన లేకపోవడం దురదృష్టకరమన్నారు. బీఆర్‌ఎస్ హయాంలో ముస్లిం మైనార్టీలకు పెద్ద పీట వేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.

ఉత్తరాదివారికి పదవుల్లో ప్రాధాన్యత ఇవ్వండి



మహేష్‌కుమార్ గౌడ్‌ను కలిసిన నిర్మల్‌కుమార్ యాదవ్

అబిడ్స్: ఉత్తర భారతీయులకు ప్రభుత్వ నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత కల్పించాలని గోషామహల్ నియోజకవర్గానికి చెందిన ఆల్ ఇండియా కాంగ్రెస్ ఓబీసీ సెల్ కోఆర్డినేటర్ నిర్మల్‌కుమార్ యాదవ్ అన్నారు. గోషామహల్ నియోజకవర్గంలో పలు రాష్ట్రాలకు చెందిన దాదాపు లక్షమంది ఉత్తర భారతీయులు ఉన్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో 20 లక్షల ఉత్తర భారతీయులు ఉన్నారన్నారు. ఈ మేరకు రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్‌కు ఆయన మెమోరాండం అందజేసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. 35 సంవత్సరాలకు పైగా కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ గల కార్యకర్తగా సేవలందిస్తున్న తనను గుర్తించి నామినేటెడ్ పదవి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్ గౌడ్ సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

వ్యక్తి అదృశ్యం

అత్తాపూర్: ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ వ్యక్తి కనిపించకుండాపోయిన సంఘటన అత్తాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అత్తాపూర్ ప్రాంతానికి చెందిన మహ్మద్ ఖరీముద్దీన్ ఈ నెల 8వ తేదీన ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. భార్య ఫోన్ చేయగా పటాన్‌చెరువు ప్రాంతంలో ఉన్నట్లు తెలిపాడు. అనంతరం రాత్రి తిరిగి ఫోన్‌చేయగా స్విచ్ ఆఫ్ వచ్చింది. దీంతో చుట్టు పక్కల ప్రాంతాలు, బంధువులు, స్నేహితుల వద్ద వాకబు చేయగా ఎలాంటి ఆచూకీ లభించలేదు. దీంతో అత్తాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మిస్సింగ్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.